కాంగ్రెస్‌కు 12 నుంచి 14 సీట్లు

- సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్

బేగంపేట, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 12 నుంచి 14 లోక్ సభ సీట్లు వస్తాయిన సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. గురువారం బేగంపేటలోని పైగా ప్యాలెస్‌లో సనత్‌నగర్ కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కమిటీ విస్తృత సమావేశం నియోజకవర్గ ఇన్‌చార్జి డా. కోటనీలిమ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి దానం నాగేందర్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ హాజరైయ్యారు. ఈసందర్భంగా దానం మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి బీజేపీలో కలుస్తారనే విష ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలతో ప్రభుత్వానికి మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. సికింద్రాబాద్ పార్లమెంటు సీటును గెలిచి రాహుల్ గాంధీకి బహుమతిగా ఇస్తామని డా. కోటనీలిమ అన్నారు. ప్రతి బూత్‌లో మెజార్టీ వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలని అనిల్ కుమార్‌యాదవ్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఫెరోజ్‌ఖాన్, డా. రవీందర్‌గౌడ్, విశాల్‌సుధాం, మునీర్‌ఖాన్, సలీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్, హాజరైన నాయకులు, కార్యకర్తలు

కాంగ్రెస్‌లో చేరిన మర్రి శశిధర్‌రెడ్డి అనుచరుడు

బేగంపేట: బీజేపీ నేత మర్రి శశిధర్‌రెడ్డి ముఖ్య అనుచరుడు షేక్‌గౌస్ బీజేపీని వీడి సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ సమక్షంలో గురువారం కాంగ్రెస్‌లో చేరారు. షేక్‌గౌస్‌కు దానం నాగేందర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 30సంవత్సరాలుగా మర్రి కుటుంబానికి విధేయుడిగా ఉన్న బేగంపేటకు చెందిన షేక్‌గౌస్ కాంగ్రెస్ పార్టీలో పలు పదవులు చేపట్టారు. మర్రికి నమ్మినబంటుగా ఉంటూ గెలుపోటముల్లో ఆయన వెంటే నడిచేవాడు. మర్రి శశిధర్‌రెడ్డితో పాటు షేక్‌గౌస్ కూడా బీజేపీలో చేరాడు. బీజేపీలో చేరిన నాటి నుంచి షేక్‌గౌస్‌కు బంధువులు, కుటుంబ సభ్యుల నుంచి వత్తిళ్లు అధికమవడంతో బీజేపీని వీడి దానం నాగేందర్ సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ప్రజల్లో ఉంటూ ప్రచారం చేయండి

బంజారాహిల్స్: ప్రజల్లో ఉంటూ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలపై ప్రచారం చేయాలని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. బంజారాహిల్స్ క్యాంపు కార్యాలయంలో గురువారం పలు నియోజకవర్గాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి ప్రజలకు అందుబాటులో లేడని, ఏ నియోజకవర్గానికి కూడా నిధులు కేటాయించలేదన్నారు. బీఆర్ఎస్ మీద కూడా ప్రజలు వ్యతిరేక ధోరణితో ఉన్నారని, ఇలాంటి అవకాశాన్ని కాంగ్రెస్ సద్వినియోగపర్చుకోవాలన్నారు.



గ్లోస్కిన్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న సినీ నటి అనన్య నాగళ్ల

బంజారాహిల్స్‌లో అడ్వాన్స్‌డ్ గ్రో హెయిర్, గ్లో స్కిన్ క్లినిక్ ప్రారంభం

బంజారాహిల్స్, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్ నెం 12లో రాయచందని క్యాపిటల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రో హెయిర్, గ్లో స్కిన్ 6వ క్లినిక్‌ను టాలీవుడ్ నటి అనన్య నాగళ్ల, గ్రో హెయిర్ ఫౌండర్ శరణ్ వెల్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అనన్య నాగళ్ల మాట్లాడుతూ.. మారుతున్న జీవనశైలి, అలవాట్లకు ప్రతి ఒక్కరిలో జుత్తు రాలడం సమస్య పెరిగిపోయిందన్నారు. చెన్నై అధారిత సంస్థ గ్రో హెయిర్ అత్యాధునిక చికిత్సలు ఇక్కడ అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. అందం మరింత ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ శరణ్ వేల్ జె మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా 38 క్లినిక్‌లు ఉన్న తాము ఈయేడాది చివరికల్లా వంద క్లినిక్‌లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. హెయిర్ గ్రోత్ చికిత్సలతో పాటు మైక్రో బ్లేడింగ్, లిప్ మైక్రో పిగ్మెంటేషన్, ఐలాష్ లిఫ్ట్ ఎక్స్‌టెన్షన్స్, లేజర్ థెరపీలు వంటి విభిన్న సేవలతో పాటు ప్రీమియం చర్మ సౌందర్య చికిత్సలను కూడా అందిస్తున్నామన్నారు. ఫ్రాంచైజీ భాగస్వామి భార్గవి గంజి మాట్లాడుతూ... అత్యాధునిక, సాంకేతిక చికిత్సల ద్వారా హెయిర్ గ్రోత్, హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్, పీఆర్‌పీ ప్రో ప్లస్, లేజర్ హెయిర్ థెరపీ, గ్రోహైర్ కాస్మెటిక్ సిస్టమ్ వంటి క్లినికల్, నాన్-క్లినికల్ చికిత్సలు అందిస్తున్నట్టు చెప్పారు.

డాక్టర్ అజయ్‌కుమార్‌కు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అవార్డ్

బంజారాహిల్స్, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): ఇంటర్నేషనల్ చాంబర్స్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ నేషనల్ ప్రెసిడెంట్, ఉమ్మడి రాష్ట్రాల ఎస్ఎంఈ చాంబర్స్ ఆఫ్ ఇండియా సలహాదారు డాక్టర్ అజయ్‌కుమార్ అగర్వాల్ ఇటీవల గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించారు. జూబ్లీహిల్స్‌లోని రోడ్ నంబర్ 45లోని ఓ రెస్టారెంట్‌లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, అజయ్‌మిశ్రా, డాక్టర్ అజయ్‌కుమార్ అగర్వాల్ వివరాలను వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా 23మంది పాజిటివ్ చేంజ్ మేకర్స్‌లో తనను గుర్తించినట్టు అజయ్‌కుమార్ చెప్పారు. లండన్ ఆర్గనైజేషన్స్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ నిర్వహించిన ఈ అవార్డు ప్రదానోత్సవం లండన్‌లోని ప్రతిష్ఠాత్మక లార్ఫ్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిందన్నారు.



అవార్డు అందుకున్న డాక్టర్ అజయ్‌కుమార్ అగర్వాల్

పృథ్వీరాజ్‌కు హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్

పంజాగుట్ట, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వరల్డ్ ఫిట్నెస్ మిషన్‌లో భాగంగా నిర్వహించిన స్నాప్స్ కిక్స్‌లో ఫైటర్ హబ్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ కృష్ణకాంత్ పార్కులో ఫైటర్ హబ్ తైక్వాండో అకాడమీలో శిక్షణ పొందిన మసాదే పృథ్వీరాజ్, బిట్ల హర్షిత అరుదైన రికార్డును సాధించారు. పృథ్వీరాజ్ ఒక్క నిమిషంలో 150స్నాప్స్ కిక్ కొట్టి హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించాడు. అయనతో పాటు బిట్ల హర్షిత ఒక్క నిమిషంలో 154 స్నాప్ కిక్స్ కొట్టి రికార్డ్ క్రైవసం చేసుకుంది. ఈ సందర్భంగా వారిని గురువారం జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్ రెడ్డి అభినందించారు. తైక్వాండో మాస్టర్ బిట్ల సుశీల్ కుమార్ వారికి ధ్రువ పత్రాలను అందించారు.



పృథ్వీరాజ్‌ను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి

స్టోన్ బ్యాచ్‌పై మరో రెండు కేసులు

బంజారాహిల్స్, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ స్టోన్ బ్యాచ్‌పై మరో రెండు కేసులు నమోదయ్యాయి. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు-2లోని గాప్ క్లాప్ స్టోర్‌లో గత నెల 20న వినియోగదారులు ఉండగా పెద్ద శబ్దాలు చేస్తూ అద్దాలు పగిలిపోయాయి. ఏమి జరిగిందో తెలియక నిర్వాహకులు ఆందోళనకు గురయ్యారు. అద్దాలు పగిలిన చోట రాయి కనిపించింది. ఇదే విషయాన్ని సదరు షోరూం సిబ్బంది యాజమాన్యానికి తెలియజేశారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-2లో జోగ్ రెస్టారెంట్ అద్దాలు ఈనెల 2న పెద్ద శబ్దాలతో పగిలిపోయాయి. తాజాగా ఇలాంటి ఘటనలపై కేసులు నమోదు కావడంతో రెండు వ్యాపార సముదాయాల మేనేజర్లు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

తిరుమలగిరి ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): ప్రమాదాల నివారణకు తిరుమలగిరి పోలీసులు చర్యలు తీసుకున్నారు. విధులు నిర్వహించడమే కాదు సమాజ సేవకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నారు. తిరుమలగిరి మిలిటరీ హాస్పటల్ వద్ద నుంచి ఓ ఆయిల్ టాంకర్ వెళ్లింది. అందులో నుంచి ఆయిల్ రోడ్డు మీద పడింది. దీంతో వాహనదారులు అదుపు తప్పి కింద పడిపోయారు. విషయం తెలుసుకున్న ఇన్‌స్పెక్టర్ మధు బాబు సంఘటనా స్థలానికి వెళ్లి సిబ్బంది చేత ఆయిల్ పడిన చోట మట్టి వేయించారు. దీంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.



రోడ్డుపై పడిన ఆయిల్ మీద మట్టి పోస్తున్న ట్రాఫిక్ పోలీసులు

సేవా కార్యక్రమాలతో సంతృప్తి

- ప్రముఖ సినీ నటుడు బాబుమోహన్

పంజాగుట్ట, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): సేవా కార్యక్రమాలతోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని మాజీ మంత్రి, ప్రముఖ సినీ నటుడు బాబుమోహన్ అన్నారు. సామాజిక సేవే లక్ష్యంగా పనిచేస్తూ వెయ్యికి పైగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన మెదక్ జిల్లాకు చెందిన డాక్టర్ సింగం శ్రీనివాసరావుకు ఆర్బీఎల్ బ్యాంక్ కమ్యూనిటీ స్టార్ అవార్డును ప్రకటించింది. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్‌బీఎల్ బ్యాంక్ ప్రతినిధులు విజయ్ కుమార్, ఇమ్రోజ్, వెంకటరామన్ కృష్ణమూర్తి, మిస్ ఇండియా ఆసియా పసిఫిక్ సుధా జైన్, సినీ నటుడు మాణిక్‌తో కలిసి డాక్టర్ సింగం శ్రీనివాసరావుకు అవార్డును అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంత సంపాదించినా రాని సంతృప్తి కేవలం పేదలకు సేవలందించడం ద్వారా వస్తుందని అన్నారు. మెతుకు సీమగా పేరొందిన మెదక్ జిల్లాలోని కుగ్రామం రాయల్ పల్లికి చెందిన డాక్టర్ శ్రీనివాసరావు డయాగ్నస్టిక్ కేంద్రం ఏర్పాటు చేసి వేలాది మందికి సహాయం చేయడం గొప్ప విషయం అన్నారు. వైద్యులు, కాలనీ సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సహాయంతో వివిధ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతో మందిని ఆదుకున్నారని, ఉచితంగా ఔషధాలు అందించారని, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు సైతం నిర్వహించారని అన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి అన్ని వైద్య పరీక్షలలో 40శాతం రాయితీ ఇస్తామని డాక్టర్ శ్రీనివాసరావు ప్రకటించారు. వైద్య శిబిరాల ద్వారా 1.50 లక్షల మంది లబ్ధిపొందారని తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెద్ద శ్రీశైలం యాదవ్, కొరియోగ్రాఫర్ నిక్సన్, డాక్టర్ పద్మిని, అనిత, సహదేవ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



డాక్టర్ సింగం శ్రీనివాసరావుకు ఆర్బీఎల్ బ్యాంక్ కమ్యూనిటీ స్టార్ అవార్డును అందజేస్తున్న మాజీ మంత్రి బాబు మోహన్, బ్యాంక్ ప్రతినిధులు

బాలుడి అదృశ్యం



మోసెస్

బౌద్ధనగర్, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి వెళ్లిన బాలుడు అదృశ్యమైన సంఘటన వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం... వారాసిగూడ అంబర్‌నగర్ ప్రాంతానికి చెందిన నాగరాజ్ కుమారుడు డి.మోసెస్(10) స్థానికంగా ఓ పాఠశాలలో నాల్గవ తరగతి చదువుతున్నాడు. గురువారం మధ్యాహ్నం 12:30 నిమిషాలకు స్కూల్ నుంచి మోసెస్ అదృశ్యమయ్యాడు. స్కూల్ యాజమాన్యం మోసెస్ తండ్రికి ఫోన్‌లో సమాచారమందించారు. మోసెస్ కోసం పలుచోట్ల వెతికినా ఫలితం లేకపోడంతో వారాసిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని బాలుడి మృతి

జీడిమెట్ల, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): సైకిల్‌పై వెళ్తున్న ఐదేళ్ల బాలుడిని వెనుక నుంచి కారు వేగంగా ఢీకొట్టడంతో కడుపులో తీవ్ర గాయాలై మృతి చెందాడు. ఈ సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ విమానపురికాలనీకి చెందిన మర్గూబ్‌అలీ కార్పెంటర్ షాపు నిర్వహిస్తున్నాడు. అతడి కుమారుడు మహ్మద్(5) బుధవారం ఉదయం 11గంటలకు విమానపురికాలనీ నుంచి తండ్రి నడుపుతున్న షాపు వద్దకు సైకిల్‌పై వెళ్తున్నాడు. అదే సమయంలో సుచిత్రా నుంచి వేగంగా వచ్చిన కారు బాలుడిని ఢీకొట్టింది. దీంతో బాలుడి కడుపుపైన వాహనం చక్రాలు ఎక్కడంతో తీవ్రగాయాలై మృతి చెందాడు. ఈ మేరకు డ్రైవర్ గడ్డం శ్రీనివాస్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేశారు. బాలుడి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

వ్యక్తి ఆత్మహత్య

అల్లాపూర్, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): మూసాపేట డివిజన్ జనతా నగర్‌కు చెందిన సంద్రాల హరిశంకర్ (34) ర్యాపిడో డ్రైవర్‌గా పని చేసేవాడు. కుటుంబ సమస్యల కారణంగా బుధవారం విషం తాగి ఆత్మహత్యకు యత్నించగా, కుటుంబసభ్యులు అతడిని గాంధీ అస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో హరిశంకర్ గురువారం ఉదయం మృతిచెందినట్టు ధ్రువీకరించారు. కేసు నమోదు చేసుకున్న కూకట్‌పల్లి పోలీసులు విచారణ జరుపుతున్నట్టు సీఐ కృష్ణమోహన్ తెలిపారు.

వాల్మీకి రామాయణమే అసలైనది

పంజాగుట్ట, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): అసలు సిసలైన రామాయణం వాల్మీకి రాసిన రామాయణం అని, ఇప్పటి వరకు మూడు వందల రామాయణాలు వచ్చాయి, అందులో కొన్ని కల్పితం ఉన్నాయని సాఫ్ట్వేర్ దంపతులు, రచయిత ప్రజ్ఞా బంక, అనంత్ ఖైతాన్‌లు అన్నారు. కల్పిత కథనాల వలన అసలైన కథ కనుమరుగయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అమీ గణత్ర ఇంగ్లిషులో రాసిన రామాయణ్ అన్ రావెల్డ్ పుస్తకాన్ని తాము అందరికీ అర్థమయ్యేలా హిందీలో రాశామన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హిందీలో రాసిన రామాయణ్ అన్ రావెల్డ్ పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని గత సంవత్సరం అమీ గణత్ర ఇంగ్లిషులో రామాయణ్ అన్ రావెల్డ్ పుస్తకాన్ని రాశారని, తాము 2023మే 19న హిందీలో పుస్తకం రాయడం ప్రారంభించామని, ఈ సంవత్సరం ఫిబ్రవరి 22 వరకు 300 పేజీలలో రాయడం పూర్తి చేశామన్నారు. వాల్మీకి రామాయణం అసలైనదని, కల్పిత కథలు వస్తే వచ్చేతరానికి మంచి సందేశం ఇవ్వలేమని, అసలు కథ కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు.



హిందీలో రాసిన రామాయణ్ అన్ రావెల్డ్ పుస్తకాన్ని అవిష్కరిస్తున్న రచయితలు ప్రజ్ఞా బంక, అనంత్ ఖైతాన్



పట్టాభిషేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

నేత్రపర్వంగా శ్రీరాముడి పట్టాభిషేకం

బంజారాహిల్స్, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్ నెం.2 ఇందిరానగర్ రామవీధిలో కొలువుదీరిన సీతారామచంద్రస్వామి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ముగిశాయి. ఈసందర్భంగా శ్రీరాముల పట్టాభిషేకం వైభవంగా నిర్వహించారు. 21మంది వైషవులతో నిర్వహించిన ఈపట్టాభిషేక మహోత్సవాన్ని తిలకించేందుకు పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చారు. శ్రీరామస్తోత్ర పారాయణంతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మికత సంతరించుకుంది. పట్టాభిషేకం అనంతరం స్వామివారు సర్వాభరణ మూర్తిగా భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కిరణ్‌కుమారాచార్యులు, శేషశైలాచార్యులు, ఆలయ ధర్మకర్త ఎస్.బాలరాజు పాల్గొన్నారు.

రణరంగంగా హెచ్‌సీయూ

- ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ విద్యార్థుల మధ్య ఘర్షణ
- హాస్టల్‌లో అర్ధరాత్రి ఘటన.. 15 మందికి గాయాలు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హాస్టల్‌లో విద్యార్థి సంఘాల మధ్య ఘర్షణ జరగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వర్సిటీ జే బ్లాక్‌లో బుధవారం అర్ధరాత్రి ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ సంఘాలకు చెందిన విద్యార్థులు పరస్పరం బాహాబాహీకి దిగారు. ఇరువర్గాల వారు ఒకరికి వ్యతిరేకంగా మరొకరు నినాదాలు చేసుకున్నారు. ఇది కాస్తా ముదరడంతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈ ఘర్షణలో 15 మంది విద్యార్థులు గాయపడ్డారు. ఏబీవీపీ నాయకులు గత ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక తమ భావజాలాన్ని వ్యతిరేకించిన వారిపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. విద్యార్థినులపై కూడా చేయిచేసుకున్నారని, అసభ్య పదజాలంతో దూషించారని తెలిపారు. గొడవను ఆపేందుకు యత్నించిన సెక్యూరిటీ సిబ్బందిపై కూడా చేయిచేసుకున్నారని, దాడులు చేస్తున్న సమయంలో వీడియో తీసిన వారిని బెదిరించి, వీడియోలు డిలీట్ చేయించారని ఆరోపించారు. వర్సిటీలో విద్యార్థులపై తరచు దాడులకు పాల్పడుతున్న వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని వీసీ కార్యాలయం ముందు గురువారం నిరసన తెలిపారు. ఇదిలా ఉండగా హస్టల్‌లో గొడవ జరగడానికి ఎస్ఎఫ్ఐ నాయకులే కారణమని ఏబీవీపీ నాయకులు ఆరోపించారు.

హోటళ్లలో జీహెచ్ఎంసీ ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లలో జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు గురువారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా నాగార్జున సర్కిల్‌లోని షానబాగ్ డీలక్స్ హోటల్, జూబ్లీహిల్స్‌లోని గౌరంగ్ డిజైన్స్‌తో పాటు మరో ఫుడ్ కోర్టును సందర్శించారు. ఈ సందర్భంగా గౌరంగ్ డిజైన్స్‌లో గడువు ముగిసిన మసాల దినుసులను గుర్తించారు.

మరో చోట లేబుల్ లేని ఉత్పత్తులను గమనించి, పరీక్షల నిమిత్తం రెండు చోట్ల నమూనాలను సేకరించి లాబోరేటరికి పంపించి నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. ఆహార భద్రతా, ప్రమాణాల చట్టం-2006 ప్రకారం హోటళ్ల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని వారు హెచ్చరించారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఓయూ వీసీ డా. రవీందర్ తదితరులు

ఓయూలో టెక్నోస్మానియా-2024 ప్రారంభం

తార్నాక, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీలో మూడు రోజుల జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ టెక్నోస్మానియా-2024 గురువారం ఘనంగా ప్రారంభమయింది. కార్యక్రమానికి ఓయూ వీసీ డా.రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓయూ వీసీ మాట్లాడుతూ.. జాతీయ స్థాయి టెక్నో ఫెస్ట్ వంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఉన్న అంతర్గత శక్తిని వెలికితీయడంతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపోందింపజేస్తాయన్నారు. అనంతరం టెక్నాలజీ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ.చింత సాయిలు మాట్లాడుతూ.. మూడు రోజుల పాటు నిర్వహించే జాతీయ టెక్నో ఫెస్ట్‌లో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు పాల్గొని తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటారని వివరించారు. కార్యక్రమంలో ప్రోగాం కన్వీనర్ ప్రొ.ఎస్. శ్రీనునాయక్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.వి.రమేష్ కుమార్, ఆర్.శ్యామ్ సందర్, ప్రొ. వి.వి. బసవరావు, ప్రొ.ప్రభాకర్ రెడ్డి, ప్రొ.బి.రాజం, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ డా. ఏ.పరశురాములు, డా.పరమేశ్వర్లు, డా.సాదం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఎఫ్‌సీ తనిఖీలపై ఎన్నికల సంఘం ఫోకస్!

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో జేఎన్‌టీయూ తలపెట్టిన ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ(ఎఫ్ఎఫ్‌సీ) తనిఖీలపై ఎన్నికల సంఘం దృష్టి సారించినట్టు తెలుస్తోంది. ఎఫ్ఎఫ్‌సీ తనిఖీలు జరిగాక ఆయా కాలేజీల్లో సీట్ల పెంపునకు జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు అనుమతిలిచ్చే అవకాశం ఉందని, ఈ ప్రక్రియలో రూ. కోట్లు చేతులు మారబోతున్నాయని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్(ఎంఎస్ఎఫ్) ఆరోపించింది. కొన్ని ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలకు రాజకీయ పార్టీలతో అనుబంధం ఉన్నందున ఎఫ్ఎఫ్‌సీ తనిఖీల ప్రక్రియ ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు డి.శ్రీకాంత్.. ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఎన్నికలు పారదర్శకంగా, నిస్పాక్షికంగా జరిగేలా చూడాలని, ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో జేఎన్‌టీయూ తనిఖీల ప్రక్రియను వాయిదా వేయాలని సీఈఓను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు శ్రీకాంత్ తెలిపారు. ఫార్మసీ కాలేజీల్లో తనిఖీలకు బ్రేక్.. ఇంజనీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్ కాలేజీల్లో 19వ తేదీనుంచి ఎఫ్ఎఫ్‌సీ తనిఖీలు నిర్వహిస్తామని జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ ఈనెల 15న జారీ చేసిన సర్క్యులర్‌లో పేర్కొన్నారు. నేటినుంచి ప్రారంభం కానున్న ఎఫ్ఎఫ్‌సీ తనిఖీల నుంచి ఫార్మసీ కాలేజీలకు మినహాయింపు ఇచ్చినట్టు తెలిసింది. గత నెలలో ఒక రోజు మాత్రం ఇంజనీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్ కాలేజీల్లో ఎఫ్ఎఫ్‌సీ తనిఖీలు నిర్వహించిన జేఎన్టీయూ అధికారులు.. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో అర్ధాంతరంగా వాయిదా వేశారు. తాజాగా చేపడుతున్న తనిఖీల నుంచి ఫార్మసీ కాలేజీలకు మాత్రమే మినహాయింపు ఇవ్వడం పట్ల ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ కాలేజీల యాజమాన్యాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. కొన్ని ఫార్మసీ కాలేజీల యాజమాన్యాలు ఫ్యాకల్టీ లోటును భర్తీ చేసుకునేందుకు గడువు కావాలని విద్యాశాఖ ముఖ్య అధికారులను కోరాయని, ఈ మేరకు గురువారం జేఎన్‌టీయూ అధికారులకు విద్యాశాఖ నుంచి ఆదేశాలు అందినట్టు సమాచారం. మరోవైపు ఎఫ్ఎఫ్‌సీ తనిఖీల ప్రక్రియపై ఎన్నికల సంఘం దృష్టి సారించినందున తనిఖీలు సజావుగా జరుగుతాయా లేదా.. మళ్లీ అర్ధాంతరంగా ఆగిపోతాయా అని.. ఎఫ్ఎఫ్‌సీల్లో సభ్యులుగా ఉన్న ప్రొఫెసర్లు చర్చించుకుంటున్నారు. ఈ విషయమై రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావును వివరణ కోరగా, ఎఫ్ఎఫ్‌సీ తనిఖీలను తాము కొత్తగా ప్రారంభించడం లేదని, గత నెలలో ప్రారంభమై ఆగిపోయిన తనిఖీల ప్రక్రియను శుక్రవారం నుంచి కొనసాగిస్తున్నామని చెప్పారు. ఎఫ్ఎఫ్‌సీ తనిఖీలు ఆపించాలని ఎన్నికల సంఘానికి విద్యార్థి సంఘాలు చేయడం గురించి తమ దృష్టికి రాలేదన్నారు.

దూర విద్యను పటిష్ఠపర్చాలి

- డా. నిర్మల్జీత్ సింగ్ కల్సి

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): సార్వత్రిక విశ్వవిద్యాలయాలు దూర విద్యలో ఈ - లెర్నింగ్ ప్రోగ్రామ్‌లు అమలు చేయడంలో మరింత ప్రయత్నం జరగాలని, సాంకేతికతను, నైపుణ్యాభివృద్ధి కోర్సులను ప్రవేశపెట్టడానికి ఓపెన్ యూనివర్సిటీలు ముందుకు రావాలని నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ చైర్ పర్సన్ డా.నిర్మల్జీత్ సింగ్ కల్సి పిలుపునిచ్చారు. డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, కామన్వెల్త్ ఎడ్యుకేషనల్ మీడియా సెంటర్ ఫర్ ఆసియా ఆధ్వర్యంలో వర్సిటీలో రెండురోజుల పాటు నిర్వహిస్తున్న ఓపెన్ యూనివర్సిటీ - ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్సెస్ ఫెస్ట్‌ను గురువారం వర్సిటీలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత అవసరాలకు అనగుణంగా మార్కెట్లో డిమాండ్ ఉన్న కోర్సులను తమ సంస్థ రూపొందించిందని, వాటిని దేశంలోని యూనివర్సిటీలు వాడుకోని విద్యార్థులకు ఉపాధి కల్పించే విధంగా కోర్సులను రూపొందించాలని సూచించారు. సెంకా డైరెక్టర్ డా.బి. శాద్రచ్ మాట్లాడుతూ.. ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్సెస్ ఫెస్ట్ నిర్వహణ ఆవశ్యకతను వివరించారు. విశ్వవిద్యాలయాల ఉపాధ్యాయులు పరిశోధనపై దృష్టి పెట్టాలని, పరిశోధనలు జవాబుదారీగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నైపుణ్యాలను పెంపొందించుకోవడంలో నైపుణ్యాభివృద్ధిని సాధించేందుకు విద్యా సంస్థలు మరింత ప్రయత్నం చేయాలని సూచించారు. అంబేద్కర్ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.కె.సీతారామరావు మాట్లాడుతూ.. జాతీయ విద్యా విధానం-2020లో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను అధిగమించడానికి ఇప్పుడు మన ముందున్న సవాళ్లు మనం ఉనికిలో లేకుండా బహిరంగ విద్యా పర్యావరణ వ్యవస్థగా ఉండాలన్నారు. ఉన్నత విద్యలో 12శాతం కంటే ఎక్కువ జీఈఆర్ జాతీయ స్థాయికి ఓపెన్ యూనివర్సిటీలు కీలకపాత్ర పోషిస్తున్నాయని, ప్రత్యేకంగా డా.బీ.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో 17 శాతం కంటే ఎక్కువ జీఈఆర్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి, న్యాక్ మాజీ డైరెక్టర్ ప్రొ.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్సెస్ పాలసీ ఓఈఆర్ విధానం, కొత్త విద్యా విధానం 2020, సమర్థవంతమైన అభ్యాసానికి తగిన పాఠ్యాంశాలు, ఆకర్షణీయమైన బోధన, నిరంతర నిర్మాణాత్మక మూల్యాంకనంతో పాటు తగిన విధంగా విద్యార్థుల మద్దతుతో కూడిన సమగ్ర విధానం అవసరమన్నారు. సార్వత్రిక విశ్వవిద్యాలయాలు నాణ్యమైన పాఠ్యాంశాల డిమాండ్లకు కట్టుబడి ఉంటూనే, ఓ.డి.యల్ ద్వారా నాణ్యమైన విద్యను మెరుగుపర్చడం మరింత విస్తరించడం అవసరమన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్ప చక్రపాణి, కేల్ డైరెక్టర్ ప్రొ.జి.లక్ష్మి కార్యక్రమాల ఏర్పాటు లక్ష్యాలు వివరించారు.



మాట్లాడుతున్న ఎన్‌సీవీఈటీ చైర్ పర్సన్ డా.నిర్మల్జీత్ సింగ్ కల్సి



వైద్య శిబిరంలో వైద్యులు, రోటరీ క్లబ్ మెంబర్లు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

వెంగళరావునగర్ బస్తీలో వైద్య శిబిరం

రాంగోపాల్‌పేట్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): పేదలు నివసించే బస్తీల్లో మరిన్ని వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన వారికి ఉచిత చికిత్సలు అందిస్తామని రోటరీ క్లబ్ సభ్యులు దామోదర్ గౌరీ అన్నారు. సర్వేజన ఫౌండేషన్ వారు రోటరీ క్లబ్, సొసైటీ ఫర్ రూరల్ డవెలప్‌మెంట్ (ఎస్ఆర్‌డీ) సహకారంతో గురువారం వెంగళరావునగర్ బస్తీలో ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం నిర్వహించారు. రోటరి క్లబ్ సభ్యులు దామోదర్ గౌరీ వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ పేదలు వైద్య శిబి రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యులు శిబిరానికి వచ్చిన రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఎక్స్ రే తీయించడం, ఫిజియోథెరపీ చేయించారు. శిబిరంలో ఆర్థోపెడిక్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బాల్‌సింగ్, సర్వేజన ఫౌండేషన్ సీఈఓ ప్రవీణ్, ఎస్ఆర్‌డీ కో ఆర్డినేటర్ ఇందిరా భారతి వెంకటేశ్వరీ, శివరాణి, బస్తీ అధ్యక్షులు మల్లేష్, అంగన్వాడీ టీచర్ రమ తదితరులు పాల్గొన్నారు.



గాంధీ వైద్య విద్యార్థులు సాధించిన బహుమతులతో ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, తదితరులు

వాలీబాల్, టేబుల్ టెన్నిస్ పోటీల్లో

గాంధీ వైద్య విద్యార్థుల ప్రతిభ

అడ్డగుట్ట, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వ విద్యాలయంలో కాకతీయ వైద్యకళాల నిర్వహించిన రెండో అంతర్‌కళాశాల క్రీడా పోటీల్లో సికింద్రాబాద్ గాంధీ వైద్య కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. పోటీల్లో మెడికల్, డెంటల్, ఫిజియో, ఆయుష్, హోమియో, యునానికి సంబంధించిన ఆరవై కళాశాలలు పాల్గొనగా వాలీబాల్, టేబుల్ టెన్నిస్‌లో ద్వితీయ స్థానం సాధించగా ఓవరాల్‌గా మూడో స్థానంలో నిలిచారు. గురువారం గాంధీ మెడికల్ కళాశాలో జరిగిన కార్యక్రమంలో విజేతలైన వైద్య విద్యార్థులను ఆదర్శ్, ఆశిష్, శశాంక్, రాజశేఖర్, అరుణ్‌రాథోడ్, విష్ణు, జీవన్, సాయితేజ, యువరాజ్, సిద్ధార్థ్, అరుణ్, సాయి, రిషిలను ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమోహన్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వేణు సత్కారించారు.

బాలుడి అదృశ్యం



మోసెస్

బౌద్ధనగర్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి వెళ్లిన ఓ బాలుడు అదృశ్యమైన సంఘటన వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం... వారాసిగూడ అంబర్‌నగర్ ప్రాంతానికి చెందిన నాగరాజ్ కుమారుడు డి.మోసెస్(10) స్థానికంగా ఓ పాఠశాలలో నాల్గవ తరగతి చదువుతున్నాడు. గురువారం మధ్యాహ్నం 12:30 నిమిషాలకు స్కూల్ నుంచి మోసెస్ అదృశ్యమయ్యాడు. స్కూల్ యాజమాన్యం మోసెస్ తండ్రికి ఫోన్‌లో సమాచారమందించారు. మోసెస్ కోసం పలుచోట్ల వెతికినా ఫలితం లేకపోడంతో వారాసిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు



రోడ్డుపై పడిన ఆయిల్ మీద మట్టి పోస్తున్న ట్రాఫిక్ పోలీసులు

తిరుమలగిరి ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): ప్రమాదాల నివారణకు తిరుమలగిరి పోలీసులు చర్యలు తీసుకున్నారు. విధులు నిర్వహించడమే కాదు సమాజ సేవకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నారు. తిరుమలగిరి మిలిటరీ హాస్పటల్ వద్ద నుంచి ఓ ఆయిల్ టాంకర్ వెళ్లింది. అందులో నుంచి ఆయిల్ రోడ్డు మీద పడింది. దీంతో వాహనదారులు అదుపు తప్పి కింద పడిపోయారు. విషయం తెలుసుకున్న ఇన్‌స్పెక్టర్ మధు బాబు సంఘటనా స్థలానికి వెళ్లి సిబ్బంది చేత ఆయిల్ పడిన చోట మట్టి వేయించారు. దీంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఓయూ వీసీ డా. రవీందర్ తదితరులు

ఓయూలో టెక్నోస్మానియా-2024 ప్రారంభం

తార్నాక, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీలో మూడు రోజుల జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ టెక్నోస్మానియా-2024 గురువారం ఘనంగా ప్రారంభమయింది. కార్యక్రమానికి ఓయూ వీసీ డా.రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓయూ వీసీ మాట్లాడుతూ.. జాతీయ స్థాయి టెక్నో ఫెస్ట్ వంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఉన్న అంతర్గత శక్తిని వెలికితీయడంతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందింపజేస్తాయన్నారు. అనంతరం టెక్నాలజీ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ.చింత సాయిలు మాట్లాడుతూ.. మూడు రోజుల పాటు నిర్వహించే జాతీయ టెక్నో ఫెస్ట్‌లో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు పాల్గొని తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటారని వివరించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ ప్రొ.ఎస్.శ్రీనునాయక్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.వి.రమేష్ కుమార్, ఆర్.శ్యామ్ సుందర్, ప్రొ.వి.వి. బసవరావు, ప్రొ.ప్రభాకర్ రెడ్డి, ప్రొ.బి.రాజం, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ డా. ఏ.పరశురాములు, డా.పరమేశ్వర్లు, డా.సాదం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

స్టోన్ బ్యాచ్‌పై మరో రెండు కేసులు

బంజారాహిల్స్, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ స్టోన్ బ్యాచ్‌పై మరో రెండు కేసులు నమోదయ్యాయి. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు-2లోని గాప్ క్లాప్ స్టోర్‌లో గత నెల 20న వినియోగదారులు ఉండగా పెద్ద శబ్దాలు చేస్తూ అద్దాలు పగిలిపోయాయి. ఏమి జరిగిందో తెలియక నిర్వాహకులు ఆందోళనకు గురయ్యారు. అద్దాలు పగిలిన చోట రాయి కనిపించింది. ఇదే విషయాన్ని సదరు షోరూం సిబ్బంది యాజమాన్యానికి తెలియజేశారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-2లో జోగ్ రెస్టారెంట్ అద్దాలు ఈనెల 2న పెద్ద శబ్దాలతో పగిలిపోయాయి. తాజాగా ఇలాంటి ఘటనలపై కేసులు నమోదు కావడంతో రెండు వ్యాపార సముదాయాల మేనేజర్లు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్‌కు 12 నుంచి 14 సీట్లు

• సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్





సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్, హాజరైన నాయకులు, కార్యకర్తలు

బేగంపేట, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 12 నుంచి 14 లోక్ సభ సీట్లు వస్తాయిన సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. గురువారం బేగంపేటలోని పైగా ప్యాలెస్‌లో సనత్‌నగర్ కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కమిటీ విస్తృత సమావేశం నియోజకవర్గ ఇన్‌చార్జి డా. కోటనీలిమ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి దానం నాగేందర్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, తదితరులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ... రేవంత్‌రెడ్డి బీజేపీలో కలుస్తారనే విష ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలతో ప్రభుత్వానికి మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. సికింద్రాబాద్ పార్లమెంటు సీటును గెలిచి రాహుల్ గాంధీకి బహుమతిగా ఇస్తామని డా. కోట నీలిమ అన్నారు. ప్రతి బూత్‌లో మెజార్టీ వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలని అనిల్ కుమార్‌యాదవ్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఫెరోజ్‌ఖాన్, డా. రవీందర్‌గౌడ్, విశాల్‌సుధాం, మునీర్ ఖాన్, సలీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మర్రి శశిధర్‌రెడ్డి అనుచరుడు

బేగంపేట: బీజేపీ నేత మర్రి శశిదర్‌రెడ్డి ముఖ్య అనుచరుడు షేక్‌గౌస్ బీజేపీని వీడి సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. షేక్ గౌస్‌కు దానం నాగేందర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 30 సంవత్సరాలుగా మర్రి కుటుంబానికి విధేయుడిగా ఉన్న బేగంపేట ప్రాంతానికి చెందిన షేక్‌గౌస్ కాంగ్రెస్ పార్టీలో పలు పదవులు చేపట్టారు. మర్రికి నమ్మినబంటుగా ఉంటూ గెలుపోటముల్లో ఆయన వెంటే నడిచేవాడు. మర్రి శశిధర్‌రెడ్డితో పాటు షేక్‌గౌస్ కూడా బీజేపీలో చేరాడు. బీజేపీలో చేరిన నాటి నుంచి షేక్‌గౌస్‌కు బంధువులు, కుటుంబ సభ్యుల నుంచి వత్తిళ్లు అధికమవడంతో బీజేపీని వీడి దానం నాగేందర్ సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ప్రజల్లో ఉంటూ ప్రచారం నిర్వహించండి

బంజారాహిల్స్, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): ప్రజల్లో ఉంటూ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలపై ప్రచారం నిర్వహించాలని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. బంజారాహిల్స్ క్యాంపు కార్యాలయంలో గురువారం పలు నియోజకవర్గాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు ఆయనను కలిశారు. వారిని ఉద్దేశించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే అనేక కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు చేపట్టిందని వాటిని ప్రజలకు వివరించాలని సూచించారు. కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి ప్రజలకు అందుబాటులో లేడని, ఏ నియోజకవర్గానికి కూడా నిధులు కేటాయించలేదని అన్నారు. బీఆర్ఎస్ మీద కూడా ప్రజలు వ్యతిరేక ధోరణితో ఉన్నారని, ఇలాంటి అవకాశాన్ని కాంగ్రెస్ సద్వినియోగపర్చుకోవాలన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్



జేబీఎస్‌లో అగ్నిప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న ఫైర్ స్టేషన్ అధికారులు

మారేడుపల్లి, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ప్రజలను చైతన్య పరచడంతో పాటు అవగాహన కల్పించేందుకు అగ్నిప్రమాదాల నివారణకు మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నట్లు జిల్లా అగ్నిమాపక అధికారి మధుసూదన్ తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ చర్యల గురించి ఫైర్ అధికారి మోహన్‌రావు ఆధ్వర్యంలో జూబ్లీ బస్ స్టేషన్‌లో గురువారం అగ్నిమాపక అవగాహన డ్రిల్ నిర్వహించారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు ఫైర్ అధికారులు వారిని కాపాడేందుకు చేసే ఉపాయాలను ఎలా అనుసరించాలో తెలియచేశారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ప్రాథమికంగా ప్రజలు స్పందించే అంశాలను వారికి తెలిపారు. ఇటీవల నగరంలో జరిగిన భారీ అగ్ని ప్రమాదాల కారణంగా సరైన అవగాహన లేకపోవడంతో అనేక మంది తమ ప్రాణాలను కోల్పోవాల్సి వచ్చిందని అన్నారు. ఇళ్లలో గ్యాస్ సిలిండర్ లీక్ అయినప్పుడు, వేసవి నేపథ్యంలో అగ్నిప్రమాదాలు జరిగిన వెంటనే తీవ్రతను తగ్గించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ అధికారులు పాల్గొన్నారు.

మాజీ సైనికుల సంక్షేమానికి బీజేపీ ప్రాధాన్యం

• ఈటల రాజేందర్



మాజీ సైనికుల ఆత్మీయ సమ్మేళనంలో ఈటల రాజేందర్

బోయినపల్లి, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): భారత త్రివిధ దళాల్లో తమ ప్రాణాలను కూడా లెక్క చేయకుండా దేశాన్ని కాపాడే బాధ్యతలు నిర్వర్తించిన మాజీ సైనికుల సంక్షేమానికి బీజేపీ అధిక ప్రాధాన్యం ఇస్తుందని బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్స్‌లో మాజీ సైనికుల ఆత్మీయ సమ్మేళనం గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఈటల రాజేందర్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వ హయాంలోనే కంటోన్మెంట్ల అభివృద్ధి పెరిగిందన్నారు. ఆర్మీలో పని చేసేందుకు యువతలో మక్కువ పెరిగిందన్నారు. హైదరాబాద్‌లో ఎకరం 100 కోట్లకు పోతుందని కేసీఆర్ గర్వంగా చెప్పుకుంటున్నారని, కానీ, మాజీ సైనికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేకపోవడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. తాను ఎంపీగా గెలిస్తే ప్రధాని మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ల వద్దకు నేరుగా వెళ్లే అవకాశం ఏర్పడుతుందన్నారు. తాను ఎంపీగా గెలిచాక ఆర్మీ హౌసింగ్ సొసైటీలకు ఇళ్ల స్థలాలు ఇప్పించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. వర్షం కారణంగా రాజ్‌నాథ్‌సింగ్ ఈ సమావేశానికి రాకపోవడం బాధాకరమని అన్నారు. స్థానిక పోలీసుల ఆంక్షల వలన చాలా మంది సమావేశానికి రాలేకపోయారన్నారు. కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ, కంటోన్మెంట్ బీజేపీ అభ్యర్థి వంశ తిలక్, మాజీ సైనిక ఉద్యోగుల సంఘం నేత రిటైర్డ్ కల్నల్ డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, మేజర్ జనరల్ రిటైర్డ్ ఎ.శ్రీనివాసరావు, టి.జే. రెడ్డి, డాక్టర్ టి.రామయ్య, ఎల్.జగన్‌రెడ్డి, గోపు రమణారెడ్డి, బీజేపీ నాయకులు మల్లారెడ్డి, శ్యాంసుందర్‌గౌడ్, బాణుక మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతో సంతృప్తి: బాబు మోహన్



డాక్టర్ సింగం శ్రీనివాసరావుకు ఆర్బీఎల్ బ్యాంక్ కమ్యూనిటీ స్టార్ అవార్డును అందజేస్తున్న మాజీ మంత్రి బాబు మోహన్, బ్యాంక్ ప్రతినిధులు

పంజాగుట్ట, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): సేవా కార్యక్రమాలతోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని మాజీ మంత్రి, ప్రముఖ సినీ నటుడు బాబుమోహన్ అన్నారు. సామాజిక సేవే లక్ష్యంగా పనిచేస్తూ వెయ్యికి పైగా ఉచిత వైద్య శిబిరా లు నిర్వహించిన మెదక్ జిల్లాకు చెందిన డాక్టర్ సింగం శ్రీనివాసరావుకు ఆర్బీఎల్ బ్యాంక్ కమ్యూనిటీ స్టార్ అవార్డును ప్రకటించింది. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పా టు చేసిన కార్యక్రమంలో ఆర్బీఎల్ బ్యాంక్ ప్రతినిధులు విజయ్ కుమార్, ఇమ్రోజ్, వెంకటరామన్ కృష్ణమూర్తి, మిస్ ఇండియా ఆసియా పసిఫిక్ సుధా జైన్, సినీ నటుడు మాణిక్‌తో కలిసి డాక్టర్ సింగం శ్రీనివాసరావుకు అవార్డును అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంత సంపాదించినా రాని సంతృప్తి కేవలం పేదలకు సేవలందించడం ద్వారా వస్తుందని అన్నారు. మెతుకు సీమగా పేరొందిన మెదక్ జిల్లాలోని కుగ్రామం రాయల్ పల్లికి చెందిన డాక్టర్ శ్రీనివాసరావు డయాగ్నస్టిక్ కేంద్రం ఏర్పాటు చేసి వేలాది మందికి సహాయం చేయడం గొప్ప విషయం అన్నారు. వై ద్యులు, కాలనీ సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సహాయంతో వివిధ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతో మందిని ఆదుకున్నారని, ఉచితంగా ఔషధాలు అందించారని, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు సైతం నిర్వహించారని అన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి అన్ని వైద్య పరీక్షలలో 40 శాతం రాయితీ ఇస్తామని డాక్టర్ శ్రీనివాసరావు ప్రకటించారు. వైద్య శిబిరాల ద్వారా 1.50 లక్షల మంది లబ్ధి పొందారని తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెద్ద శ్రీశైలం యాదవ్, కొరియోగ్రాఫర్ నిక్సన్, డాక్టర్ పద్మిని, అనిత, సహదేవ్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.




పృథ్వీరాజ్‌ను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి

పృథ్వీరాజ్‌కు హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్

పంజాగుట్ట, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వరల్డ్ ఫిట్నెస్ మిషన్‌లో భాగంగా నిర్వహించిన స్నాప్స్ కిక్స్‌లో ఫైటర్ హబ్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ కృష్ణకాంత్ పార్కులో ఫైటర్ హబ్ తైక్వాండో అకాడమీలో శిక్షణ పొందిన మసాదే పృథ్వీరాజ్, బిట్ల హర్షిత అరుదైన రికార్డును సాధించారు. పృథ్వీరాజ్ ఒక్క నిమిషంలో 150స్నాప్స్ కిక్ కొట్టి హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించాడు. ఆయనతో పాటు బిట్ల హర్షిత ఒక్క నిమిషంలో 154 స్నాప్ కిక్స్ కొట్టి రికార్డ్ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా వారిని గురువారం జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్ రెడ్డి అభినందించారు. తైక్వాండో మాస్టర్ బిట్ల సుశీల్ కుమార్ వారికి ధ్రువ పత్రాలను అందించారు.

డాక్టర్ అజయ్‌కుమార్‌కు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అవార్డ్



అవార్డు అందుకున్న డాక్టర్ అజయ్‌కుమార్ అగర్వాల్

బంజారాహిల్స్, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): ఇంటర్నేషనల్ చాంబర్స్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ నేషనల్ ప్రెసిడెంట్, ఉమ్మడి రాష్ట్రాల ఎస్ఎంఈ చాంబర్స్ ఆఫ్ ఇండియా సలహాదారు డాక్టర్ అజయ్ కుమార్ అగర్వాల్ ఇటీవల గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించారు. జూబ్లీహిల్స్‌లోని రోడ్ నంబర్ 45లోని ఓ రెస్టారెంట్‌లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, అజయ్‌మిశ్రా, డాక్టర్ అజయ్‌కుమార్ అగర్వాల్ వివరాలను వెల్లడించారు.

ప్రపంచ వ్యాప్తంగా 23మంది పాజిటివ్ చేంజ్ మేకర్స్‌లో తనను గుర్తించినట్టు అజయ్‌కుమార్ చెప్పారు. లండన్ ఆర్గనైజేషన్స్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ నిర్వహించిన ఈ అవార్డు ప్రదానోత్సవం లండన్‌లోని ప్రతిష్టాత్మక లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిందన్నారు.



నివేదితకు బీ ఫారం అందచేస్తున్న కేసీఆర్

నివేదితకు బీ-ఫామ్ అందజేత

• కంటోన్మెంట్‌లో గెలిచి రావాలని కేసీఆర్ ఆశీర్వాదం

సికింద్రాబాద్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితకు పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం బీ-ఫామ్ అందచేశారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, సీహెచ్. మల్లారెడ్డిల సమక్షంలో నివేదితను ఆశీర్వదించి ఎన్నికల ఖర్చు కోసం పార్టీ తరపున రూ.40 లక్షల చెక్కును అందచేశారు. ఉప ఎన్నికల్లో కంటోన్మెంట్‌లో విజయం సాధించి రావాలని ఆకాంక్షించారు. కంటోన్మెంట్‌లో మరోసారి గులాబీ జెండా రెపరెపలాడడం ఖాయమని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తనపై విశ్వాసంతో అసెంబ్లీ టిక్కెట్ కేటాయించినందుకు కేసీఆర్‌కు నివేదిత కృతజ్ఞతలు తెలిపారు. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

సాయన్న బాటలో నడుస్తా: నివేదిత

సికింద్రాబాద్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): తన తండ్రి సాయన్న బాటలో నడుస్తానని, కంటోన్మెంట్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత అన్నారు. రెండో వార్డు రసూల్‌పురా బస్తీల్లో గురువారం ఆమె విస్తృత స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ తనకు, మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.



ఎన్నికల ప్రచారంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్

అధికార పార్టీ ఎమ్మెల్యే ఉంటేనే అభివృద్ధి

• కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ ఎన్నికల ప్రచారం

రెజిమెంటల్‌బజార్, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): జనాభ పెరగడంతో గతంలో ఉన్న డ్రైనేజీ, వాటర్ పైపులైన్లు, రోడ్లు సరిపోవడం లేదని పెరిగిన జనాభాకు సరిపడే విధంగా అభివృద్ధి పనులు చేయాలంటే తనను కంటోన్మెంట్‌లో ఎమ్మెల్యేగా గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్ అన్నారు. గురువారం రెజిమెంటల్ బజార్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో కొన్నింటిని అమలు చేసిందని మిగతావి ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత అమలు చేస్తుందన్నారు. అధికారంలో ఉన్న పార్టీ ఎమ్మెల్యే ఉంటేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి సునీతామహేందర్ రెడ్డికి, కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎస్.రాజేష్ యాదవ్, అల్లాడి గౌరిశంకర్, నందికంటి రవి, డివిజన్ అధ్యక్షుడు బాబురావు, కాంగ్రెస్ నాయకులు జూడ్ పాల్, శ్రీనాథ్, శ్రవణ్, నాగేశ్ యాదవ్, బాబురావు, ఏసురత్నం, రశీద్, బద్రినాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



తల్లిదండ్రులతో తాను వేసిన స్కెచ్ గాలను చూపిస్తున్న జునాలి

కేరళ స్కెచ్ గాలా 2024 సంబరాల్లో నగరానికి చెందిన జునాలి స్కెచ్‌లు

మారేడుపల్లి, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): కేరళలోని త్రిశూర్‌పురం పట్టణంలో ఏప్రిల్ 14 నుంచి 17వ తేదీ వరకు మూడురోజుల పాటు త్రిశూర్‌పురం స్కెచ్ గాలా 2024 (చిత్రలేకనం) నిర్వహించారు. కార్యక్రమంలో హైదరాబాద్ అర్బన్ స్కెచ్ గాలా ప్రతినిధులు ఇషాక్, ఫరాజ్ ఆహ్వానం మేరకు సికింద్రాబాద్ మారేడుపల్లికి చెందిన చలంచర్ల జునాలి త్రిశూర్‌పురంలో జరిగిన స్కెచ్ గాలాలో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్‌లోని పేజ్ జూనియర్ కాలేజ్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. స్కెచ్ గాలా పోటీల్లో భాగంగా వడకనాథన్ ఆలయం, త్రిశూర్‌పురం ఉత్సవాలు, ఉత్సవ ఏనుగులను, త్రిశూర్ పురాతన తాలూకా భవనం, బేసిల్లిక చర్చి తదితర 30 చారిత్రత్మక కట్టడాలను వారి చిత్రలేక కళ ద్వారా లైవ్‌గా చూస్తూ స్కెచ్ (చిత్రలేఖనం) వేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి కాకుండా దేశ విదేశాల నుంచి వచ్చిన దాదాపు 100 మంది చిత్ర కళాకారులు ఆకట్టుకునే విధంగా స్కెచ్ వేసి అందరి అభినందనలు పొందారు. గురువారం మారేడుపల్లిలోని సీహెచ్ జునాలి తల్లిదండ్రులు డాక్టర్ సునీల్ కుమార్ సంధ్యారాణి దంపతులు కూతురుని అభినందించి స్వీట్స్ తినిపించారు.